శ్రీ పొట్టిశ్రీరాముల నెల్లూరు
వార్త

## మంత్రి నారాయణని కలిసిన ఎస్పి



నెల్లూరు, జులై 15, ప్రభాతవార్త – వైద్యం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పి కృష్ణకాంత్ నగరంలోని గోమతి నగరంలో ఉన్న నారాయణల ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో నారాయణకి పూల మొక్కనుఅందజేసారు. మంత్రి ఎస్పితో జిల్లాలోని శాంతిభద్రతల గురించి చర్చించారు.

## కలెక్టర్‌ను కలిసిన నగర మేయర్ స్రవంతి



నెల్లూరు అర్బన్, జులై 15, ప్రభాతవార్త నూతన జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బా ధ్యతలు స్వీకరించిన ఓ. ఆనంద్‌ను నగర పాలక సంస్థ మేయర్ పోట్లూరి స్రవంతి కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. సోమవారం మధ్యాహ్నాం కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్‌ను కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు.

## పీఠాధిపతిని ఆహ్వానించేందుకు కడపకు వెళ్లిన ఉత్సవ కమిటీ



నెల్లూరు టౌన్, జులై 15, ప్రభాతవార్త ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బారా షహీద్ దర్గా రొట్టెల పండుగకు సంబంధించి గంధ మహోత్సవానికి కడప పీఠాధిపతి ఆరిపుల్ల హుసేనిని ఆహ్వానించేందుకు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ఉత్సవ కమిటీ సోమవారం కడపకు బయలుదేరి వెళ్లారు. ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాదర్ భాషాతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు నెల్లూరు దర్గా నుంచి బయలుదేరారు. ఈ మేరకు రొట్టెల పండుగకు తప్పకుండా రావాలని కడప పీఠాధిపతికి ఆహ్వాన పత్రాన్ని అందజేసి తిరిగి నెల్లూరుకు ఉత్సవ కమిటీ సభ్యులు చేరుకుంటారు. ఈనెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అత్యంత వైభవంగా ఐదు రోజుల పాటు అధికారికంగా బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది బారా షహీద్ దర్గాకు సంబంధించి పెద్ద ఎత్తున మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. కడపకు బయలుదేరిన వారిలో సయ్యద్ సమీ, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్, శంషుద్దీన్, షేక్ మునీర్, రసూల్, పఠాన్ జాఫర్ ఖాన్, జిలాని, అశ్లాంతోపాటు పలువురు మైనార్టీ నేతలు ఉన్నారు.

## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిని అభినందించిన వేమిరెడ్డి దంపతులు



కోవూరు జూలై 15 ప్రభాతవార్త : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు సోమ వారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవిని మర్యాదపూ ర్వకంగా కలిశారు. అమరావతి సచివాలయానికి సోమ వారం చేరుకున్న వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. పలు అంశాలపై మంత్రితో చర్చించారు.

## మేము ఓడినా ..ప్రజలకు అన్యాయం జరగనివ్వం



తోటపల్లిగూడూరు, జూలై15ప్రభాతవార్త తాము ఓడినా నియోజకవర్గంలోని ప్రజలకు అన్యాయం జరగని వ్వం అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం తోటపల్లి గూడూరులోని రిషీ కళ్యాణ మండపంలో నిర్వ హించిన వైయస్‌ఆర్‌సిపి కార్యకర్తలస మావేశంలో మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట చరిత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నఏకైక ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఎక్కడ లేని విధంగా పరిపాలన సంస్కరణలు ప్రవే శపెట్టారన్నారు. నేడు అధికారం లేకున్నా ప్రజలకు అండగా నిలవాలని జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చార న్నారు.నెల రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం పోకడలు చూస్తే ప్రజలను మోసం విధంగా వుంది. చంద్ర బాబు పరిపాలనఅంతా జగన్‌మోహన్ రెడ్డి గారిని లక్ష్యంగా చేసుకోని విమర్శలు చేయడం తప్ప మరోటి లేదన్నారు.సచివాలయాలనుతీసుకురావడం విధ్వంసమా అన్నారు. పేదవాడికి సంక్షేమ కార్యక్రమాలను అందించడమే విధ్వంచమా అని కాకాణి ప్రశ్నించారు. పలువురు పార్టీ నాయకులు వున్నారు.

## టిడిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తున్నది



నెల్లూరు రూరల్, జులై 15, ప్రభాతవార్త తెలుగుదేశం ప్రభుత్వం మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నెల్లూరు సిటి ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్, వవిజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, హంజా హుస్సేనీ, పెర్నేటి కోటేశ్వర రావులతో కలిసి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి 15 వేల రూపాయిలు చొప్పున ఇస్తానని చెప్పిన చంద్రబాబు నేడు యూటర్న్ తీసుకున్నారన్నారు. ఇటీవల పాఠశాల విద్య అధికారులు విడుదల చేసిన జీవో నెంబర్ 95లో పిల్లలను స్కూలుకు పంపిన ప్రతి తల్లికి 15 వేల రూపాయిలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇది మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. గత మా ప్రభుత్వంలో అమ్మఒడి పథకం పై షర్మిలమ్మ కామెంట్స్ సరికాదన్నారు. ఒకసారి వైఎస్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసుకోవాలని షర్మిలకి హితవు పలికారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు పై గత ప్రభుత్వం పోలీస్ కస్టడీకి తీసుకోవడం పై తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై, ప్రభుత్వం 307కేసు బనయించడం దారుణమన్నారు. పలు కేసుల్లో నిందితుడుగా ఉన్న రఘురామకృష్ణం రాజును గతంలో ఏపోలీసులు అరెస్టు చేస్తే ఆ విషయంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై నేడు 307 కేసులు నమోదు చేయడం రాజకీయ కక్షేనన్నారు. రెండు సంవత్సరాల క్రితమే రఘురామకృష్ణం రాజు ఈ విషయంపై సుప్రీం కోర్టుకు వెళ్లినప్పటికీ సుప్రీం కోర్టు ఈ కేసును కొట్టి వేసిందన్నారు. అలాంటిది పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటనకు సంబంధించి నేరుగా నాటి ముఖ్యమంత్రి మీద ఏకంగా 307 కేసు పెట్టడం దేశంలో ఎక్కడా జరగదు. జరగలేదని అన్నారు. గత ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి జిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను తెస్తామని హామీ ఇచ్చింది. అలాంటిప్రక్రియ చేపట్టకుండా తిరిగి జిపిఎస్‌ను అమలు చేసే విధంగా జీవో విడుదల చేయడం ఉద్యోగాలను మోసం చేయడమేనని కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రజలను ప్రతి విషయంలోనూ మోసం చేయాలని చూస్తుందన్నారు. ఇసుక ఉచితం అని చెప్పిన తెలుగుదేశం పార్టీ నేడు ట్రాక్టర్‌కు 3500 రూపాయిలు వసూలు చేస్తూ ముక్కాలు ట్రాక్టర్ మాత్రమే నింపుతూ ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రజలను మోసం చేయాలని చూస్తే వైసిపి ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా పోరాటం చేస్తుందన్నారు. ప్రజలు పక్షాన నిలబడేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు వెనకడుకేసే ప్రసక్తిలేదన్నారు.

## మంత్రి ఆనంని కలిసిన ఎస్పీ



నెల్లూరు, జులై 15, ప్రభాతవార్త – వైద్యం తెలుగేదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనా రాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పి కృష్ణకాంత్ నగరంలోని సంతపే టలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాల యంలో రామానారాయణ రెడ్డికి పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం మంత్రి ఎస్పీతో జిలాలోని శాంతిభద్రత గురించి చర్చించారు.

# చరిత్రలో నిలిచేలా రొట్టెల పండుగ



**దర్గా ఆవరణలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత**
**7 జోన్లుగా దర్గా ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు**
**2 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**
**స్వర్ణాల చెరువులో గజ ఈతగాళ్ళు, బోట్లతో గస్తీ**
**అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి**
**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

నెల్లూరు అర్బన్, జులై 15, ప్రభాతవార్త చరిత్రలో నిలిచేలా ప్రపంచ ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రొట్టెల పండుగ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి మంత్రి అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014 – 19లో తాను మంత్రిగా దర్గాలో శాశ్వత మరుగుదొడ్లు, సిమెంటు రోడ్లు, ఘాట్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, రొట్టెల పండుగలో పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అదే విధంగా ఇప్పుడు కూడా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, పార్కింగ్ ప్రదేశాల్లో కూడా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా సమీక్షించారు. మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయితీ, వైద్యారోగ్యశాఖ, మత్స్యశాఖ, అగ్నిమాపక తదితర శాఖల వారీగా చేపట్టిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణకు సుమారు 5 వేల మందిని ప్రైవేటుగా నియమిస్తున్నామని, పార్కింగ్ ప్రదేశాల్లో టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం కల్పిస్తున్నామని, 12 తాగునీటి స్టాల్స్ ఏర్పాటు చేసి నిరంతరం భక్తులకు స్వచ్ఛమైన నీటిని అందించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. 2 వేల మందితో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాలతో గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారులు మంత్రికి వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణకు సుమారు 5 వేల మందిని ప్రైవేటుగా నియమిస్తున్నామని, పార్కింగ్ ప్రదేశాల్లో టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, 12 తాగునీటి స్టాల్స్ ఏర్పాటు చేసి నరంతరం భక్తులకు స్వచ్ఛమైన నీటిని అందించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. 2 వేల మందితో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాలతో గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారులు మంత్రికి వివరించారు. ఘాట్ల వద్ద నిరంతరం పరిశుభ్రంగా ఉంచేందుకు అగ్ని మాపక శాఖ ద్వారా 10 పంపుల ద్వారా వాటర్‌ను పంపింగ్ చేయనున్నట్లు చెప్పారు. 45 మంది గజ ఈతగాళ్ళ, రెండు బోట్లలో గస్తీ ఏర్పాటు చేసినట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. కనుమూరు, ఏఎస్‌పేట దర్గాలకు నిరంతరం బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ స్టాల్స్ 57 రకాల మందులు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. స్పెషలిస్టు వైద్యులను కూడా వైద్యశిబిరాల్లో అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా, ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ తెలిపారు. రొట్టెల పండుగ వచ్చే భక్తులందరూ సంతృప్తి చెందేలా అధికారులందరూ పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 17వ తేది నుంచి సుమారు వారం రోజుల పాటు రొట్టెల పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ పండుగకు ప్రపంచవ్యాప్తంగా దాదాపుగా 20 లక్షల మందికి పైగా బారాషహీద్ దర్గా సందర్శనకు విచ్చేస్తారని చెప్పారు. కులమతాలకతీతంగా అందరూ విచ్చేసి స్వర్ణాల చెరువులో కోరిన కోర్కెలు తరేందుకు రొట్టెలు పట్టుకోవడం, తర్వాత సంవత్సరంలో వచ్చి కోర్కె తీరిన అనంతరం మళ్లీ రొట్టెలు వదలడం గత 400 సంవత్సరాలకు పైగా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుగుతుందన్నారు. ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతుందంటే అది బారాషహీద్ దర్గా పట్ల భక్తులకున్న ప్రగాఢ విశ్వాసమన్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగ నిర్వహణపై అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సంపూర్ణ చర్యలు తీసుకుంటున్నామని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య శిబిరాలు, ఎలక్ట్రిసిటీ, ఫైర్ అధికారుల పర్యవేక్షణ, దివ్యాంగులకు సౌలభ్యంగా ఏర్పాట్లు, స్వచ్ఛంధ సంస్థల వారు భోజనాలు ఏర్పాటు చేస్తే వారికి వసతుల కల్పన తదితర అంశాలపై కలెక్టర్‌తో పాటు అన్నీ శాఖల అధికారులతో మాట్లాడినట్లు మంత్రి నారాయణ తెలిపారు. బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు సంబంధించి 95శాతం మేర పనులన్నీ పూర్త య్యాయని, మిగిలిన 5 శాతం కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఏఎస్పీలు సౌజన్య, గాదె శ్రీనివాసరావు, శ్రీనివాసులు, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద, సిటీ ప్లానర్ దేవీకుమార్, డిఎంఅం డ్హెచ్‌వో పెంచలయ్య, మున్సిపల్ ఎస్ఈ సంపత్ కుమార్,విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, మత్స్యశాఖ ఎస్ఈ నాగేశ్వర రావు, డిపివో సుస్మిత, ఆర్డీవో మలోల, తహశీల్దార్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రాధాన్యత



నెల్లూరు క్రైం, జులై 15, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా నూతన ఎస్పిగా జి. కృష్ణకాంత్ సోమవారం భాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా కర్నూల్ నుండి నెల్లూరు జిల్లాకు ఎస్పిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటట్టిన వంద రోజుల గంజాయి నిర్మూలన విధానంలో భాగంగా జిల్లాలో పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపకల్పన చేస్తామన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరలను అరికట్టేందుకు మహిళా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ నేర నియంత్రణ ట్రాఫిక్ తదితర సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించి కార్యాచరణ రూపకల్పన చేస్తామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితేకఠిన చర్యలు, సంఘ విద్రోహ శక్తులపై ప్రత్యేక నిఘా పెడుతామన్నారు. ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సహకారంతో వారి ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఏపోలీసులు, వారి కుటుంబాల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారి స్తామన్నారు. ప్రజలు, మీడియా మిత్రల స్నేహపూర్వక సహకారం ఎంతోఅవసరమని, సమన్వయంతో ముందుకెళ్దామని సూచించారు. అనంతరం సబ్ డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులు, ఎస్‌బి, డిసిఆర్‌బి, పోలీసు కార్యాలయ సిబ్బంది, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల స్వీకరణ



నెల్లూరు క్రైం, జులై 15, ప్రభాతవార్త స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ సిహెచ్ సౌజన్య, అడిషనల్ ఎస్పి క్రైమ్ ఏవిఆర్‌పిబి ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన వారి ద్వారా 105 ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదులను స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్, మహిళా సంబంధిత ఫిర్యాదులపై త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ తగాదాల నేపథ్యంలో భార్యా భర్తల వివాదాలను కౌన్సెలింగ్ వేదికగా వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిని నమ్మి మోసపోవద్దని, వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నమోదు కాబడిన యాక్సిడెంట్ కేసులలో త్వరితగతిన దర్యాప్తు చేసి ముద్దాయిల పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద, మిస్సింగ్ ఫిర్యాదులపై తక్షణం స్పందించి, అన్ని కోణాలలో దర్యాప్తు చేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గిరిజనులను ఆధార్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు కట్



నెల్లూరు అర్బన్, జులై 15, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టర్‌కి గిరిజనులకు మాన్యువల్ క్యాస్ట్ సర్టిఫికేట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. గత కొంత కాలంగా జిల్లాలోని అనేక మండలాల్లో ఆధార్ కార్డులు లేక గిరిజనులు ప్రభుత్వ పథకాలు పొందలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో గెజిటెడ్ అధికారి సంతకం ఉన్న అలాగే మాన్యువల్ క్యాస్ట్ సర్టిఫికెట్లు ఉన్న ఆధార్ నమోదు ప్రక్రియ జరిగేదని తద్వారా గిరిజనలకు ఆధార్ కార్డులు ఐటిడిఏ సంస్థలో ఏర్పాటు చేయబడ్డ ఆధార్ సెంటర్ నుండి డౌన్లోడ్ చేసి గిరిజనకు ఇచ్చే వాళ్లని ఇప్పుడు ఆ ప్రక్రియ లేనందున ఆన్‌లైన్ క్యాస్ట్ సర్టిఫికేట్లు ఉంటేనే నమోదు చేస్తామని ఆధార్ ఎసెంటర్ వాళ్లు చెప్పడం వలన ఆన్‌లైన్ క్యాస్ట్ సర్టిఫికేట్ పొందాలంటే గిరిజనుల దగ్గర ఎలాంటి గుర్తింపు కార్డులు లేనందున ఆన్లైన్ కావడం లేదని అందువల్ల పర్మనెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్స్ మంజూరు కావడం లేదని ఎంత చెప్పినా ఇటీవల కాలంలో ఆత్మకూరు తహశీల్దార్ వారు రెండు వారాలు గిరిజనులను తన కార్యాలయం చుట్టూ తిప్పు కంటూ పెట్టారని తద్వారా గిరిజనుల కూలి పనులు పోయినవనీ జిల్లా డిఆర్‌ఓకి తెలపగా స్పందించిన ఐటిడిఏ డిటిడబ్ల్యూని పిలిచి వారందరికి యద్ధ ప్రాతిపదికన ఆధార్ కార్డులు ఇప్పించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బిఎల్ శేఖర్ మాజీ జిల్లా విజిలెన్స్ అండ్ మోడరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షులు ఇండ్ల రవి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మాణికుల నాగరాజు, భాదితులు పాల్గొన్నారు.

## అక్రమాలకు, అరాచకాలకు నిలయంగా మారిన కావలిని ప్రక్షాళన చేస్తా !




కావలి, జులై 15 ప్రభాతవార్త అక్రమాలకు, అరాచకాలకు నిలయంగా మారిన కావలిని ప్రక్షాళన చేస్తానని, కావలిని కాపు కాస్తూ సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య పాల్గొన్నారు. వినతి పత్రాలతో వచ్చిన ప్రజల సమస్యల్ని ఎమ్మెల్యే తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడారు. సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. కావలిని నిరంతరం కాపు కాస్తానన్నారు. అవినీతి, అరాచకాలపై యుద్ధం ప్రకటిస్తానన్నారు. వినతి పత్రాలతో కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలు వైసిపి పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్నారు. కావలి పట్టణంలో పంట కాలువలు, గుంటలు, పోరంబోకు భూములు, ప్రభుత్వానికి సంబంధించిన భూములు మొత్తం ఆక్రమణలకు గురయ్యాయన్నారు. అక్రమార్కుల చేతుల్లో చిక్కుకున్నాయన్నారు. పాతూరుకు చెందిన రైతులు వీటన్నింటిని స్వాధీనం చేసుకుని పాతూరు మునకకు కాకుండా చేయాలని కోరారన్నారు. వాటిపై విచారణ చేపడతామన్నారు. ఒక్క ఎకరా ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణదారుల కబంధ హస్తాలలో నుంచి బయటకు తీస్తానన్నారు. కావలి బాగుండాలన్నారు. కావలి మునకకు గురికాకూడదన్నారు. కాలువలలో పూడిక తీయిస్తున్నామన్నారు. అన్ని కాలువలలో పూడిక తీయడం నీరు సజావుగా పారుదల జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కావలి జగనన్న మెగా లేఅవుట్‌లో భారీగా అవినీతి జరిగిందన్నారు. ఇంట్లో వుండే ప్రతి ఒక్కరి పేరు మీద ఇళ్ల స్థలాలు కేటాయించి వున్నారన్నారు. గత వైసిపి పాలనలో అంతా దోపిడీ, అరాచకం తాండవం చేసిందన్నారు. అన్నిటిపై విచారణ చేపడతానన్నారు. ప్రతి ఒక్క అవినీతి బాగోతాన్ని బయటకు తీస్తానన్నారు. పంట కాలువలను, గుంటలను, వాగాలను, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఆయన వెంట టిడిపి నేతలు, జనసేన నేతలు,బిజెపి నేతలు పాల్గొన్నారు.

## జలదంకిలో ఘనంగా ప్రారంభమైన మొహర్రం వేడుకలు



**జలదంకి,జులై15,ప్రభాతవార్త :** ముస్లిం సోదరులు జరుపుకొనే ముఖ్యమండుగల్లో ఒకటైన మొహర్రం వేడుకలు మండల కేంద్రమైన జలదంకిలో సోమవారం ఘనంగా ప్రారంభమైనాయి.నాలుగు రోజులపాటు అత్యంత పవిత్రంగ జరిపే పీర్లపండుగ మొదటిరోజు నైవేద్యాలు తెచ్చే కార్య క్రమానికి శ్రీకారంచేట్టారు.ఈక్రమంలో సయ్యద్ రసూల్ కుటుంభ సభ్యులు తొలుత నైవేద్యాలను సమర్పించారు.ఈసందర్బంగ మేళ,తాళాల తో ఊరేగింపుగ పీర్ల చావడికి తీసుకువాచ్చరు.అనంతరం సాంప్రదాయ బద్దంగ పలు కుటుంబాలవారు నైవేద్యాలను సమర్పించారు.ఈసందర్బంగ ముజావర్‌లు దైవప్రవవక్త మహమ్మద్ మనుమళ్ళు హసన్,హుస్సేన్ వీరోచిత ప్రాణత్యాగాన్ని గుర్తుచేస్తూ వివరించారు.ఊదువేసి సాంప్రదాయాన్ని కొనసాగించారు.పీర్ల పండుగ సందర్బంగ చావడిని విద్యుత్ దీపకాంతులతో మిరిమెట్లు గొలిపేలా సుందరంగ తీర్చిదిద్దారు.గుండం ఏర్పాటు చేశారు.

## స్కూలు బ్యాగులు అందజేత



**జలదంకి,జులై15,ప్రభాతవార్త :** జలదంకి మండలంలోని పాఠశాలలకు సోమవారం స్కూలు భ్యాగులను అందజేశారు.స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో ఆయా పాఠశాలల ఉపాద్యాయులకు మండల విద్యాశాఖాది కారులు శ్రీధర్,సిహెచ్ నాగేశ్వరరావులు మొత్తం 49 పాఠశాలలకు గాను అవసరమైన 3576 సంచులను హెచ్‌ఎమ్‌లు దగ్గరుండి పిల్లలకు అందించారు.ఇప్పటికే పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్,షూలు,బెల్ట్‌లు తదితరు కిట్‌లను పంపిణీచేయడం జరిగిందని అదికారులు వివరించారు.పిల్లల చుదువులపై ప్రత్యేక శ్రద్దపెట్టి బోదనలు,ఆటపాటలతో అన్నివిదాల వారిని చైతన్యవంతులను చేయడం జరుగుతుందని తెలిపారు.

## పంట సాగుదారుల హక్కు పత్రాల మంజూరు పై రైతులకు అవగాహన



**పొదలకూరు, జులై 15, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని కాటిపర్తి, ప్రభగిరిపట్నం, నేదురుపల్లి, బత్తులపల్లి గ్రామాలలో పంట సాగుదారుల హక్కు పత్రాల మంజూరుపై రైతులకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వాసు మాట్లాడుతూ పొదలకూరు మండలం 36 రెవెన్యూ గ్రామాలకు 1364 పంట సాగుదారుల హక్కు పత్రాలను లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ప్రభుత్వం పంట సాగుదారఉలకు ఇచ్చే సిసిఆర్‌సి కార్డుల ద్వారా పట్టాదారునికి ఎలాంటి నష్టం వాటిల్లదని తెలియజేసారు. సిసిఆర్‌సి కార్డుల ద్వారా సాగుదారులకు కేవలం పండించిన పంటపై మాత్రమే హక్కు ఉంటుందని తెలియజేశారు. సిసిఆర్‌సి కార్డుల ద్వారా పంటసాగుదారులకు సబ్సిడీ విత్తనాలు, బ్యాంకు రుణ సదుపాయాలు పంట నష్టపరిహారం పొందుటకు ఉపయోగపడుతుందన్నారు. సిసిఆర్‌సిల ద్వారా పంటసాగుదారులు, పండించిన పంటనుధ్యానం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుటకు అనుమతించబడునని తెలిపారు. సిసిఆర్‌సి కార్డుల పంటసాగుదారులకు అందించుట ద్వారా పట్టాదారులకు భూ యాజమాన్య హక్కులకు ఎలాంటి నష్టం వాటిల్లదని తెలిపారు. సిసిఆర్‌సి కార్డు కేవలం 11 నెలల కాలపరిమితిని కలిగి వుంటుంటని పంట సాగుదారులకు ఎలాంటి భూ యాజమాన్య హక్కులు వర్తించవు అని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందజేసే సిసిఆర్‌సి కార్లుకు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఏడుకొండలు నాయక్, విఆర్‌ఓ పుల్లయ్య, విఆర్‌ఓ పెంచలయ్య, విఆర్‌ఏలు మౌనిక, అజయ్ కుమార్, చంద్రశ్రీ, శ్రావణి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అధిక మార్కులు సాధించిన విద్యార్ధులకు నగదు బహుమతి



**అనుమసముద్రంపేట,జులై15,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని ఠాగూర్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో 2023-24 విద్యాసంవత్సరంలో 10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచిన వి.యశితకు టాగూరు పాఠశాల లో విద్యాభ్యాసం పూర్తిచేసి ఉన్నత స్థానంవలో ఉన్న పొనుగోటి మనోహర్‌రెడ్డి కుమారులు మధుసూధన్‌రెడ్డి, మహేష్‌రెడ్డిలు ప్రతి సంవత్సరం పాఠశాల ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు 10వేల రూపాయల నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుంది. ఆకార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం 2023-24 విద్యాసంవత్సరంలో పాఠశాల ప్రధామస్థానంలో నిలిచిన వి.యశితకు 10వేల రూపాయల నగదు బహుమతి , మెడల్, షీల్డ్ బహూకరించారు. ఠాగూర్ పాఠశాలలో అనేక సంవత్సరాలు ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పనిచేసి విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్ది పాఠశాల మీద ఉన్న మమకారం, విద్యార్థుల మీద ఉన్న అభిమానంతోఆయన సతీమణి సత్యవతమ్మ జ్ఞాపకార్ధం నాగభూషణం ఠాగూర్ పాఠశాలలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌లో అపస్మా నిర్వహించినజిల్లా స్థాయి పరిక్షలో ప్రధమస్థానంలో నిలవడమే కాక ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన అపస్ టాలెంట్ టెస్ట్‌లో కూడా నియోజకవర్గంలో ప్రధమస్థానంలో నిలిచిన కె.మోహన్‌నరేంద్రకు 10వేల రూపాయలను , షీల్డ్, మెడల్‌తో సత్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.వి.రమణారెడ్డి, డైరెక్టర్ కె.దొరస్వామి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్దికి అభినందనలు



**బుచ్చి జులై 14 ప్రభాతవార్త :** నారాయణపురం పాఠశాలకు చెందిన విద్యార్దిని గుంజి నవ్యశ్రీ బుచ్చిరెడ్డిపాళెంలోని రామచంద్రాపురంలోని గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందిన సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చీదరాలచెన్నయ్య,సహచర ఉపాధ్యాయులు నవ్యశ్రీని అభినందించారు. ఆ అమ్మాయికి స్వీట్లు,నగదు ,పండ్లు అందజేశారు. ఈ సందర్బంగా డాక్టర్ చీదరాల చెన్నయ్య మాట్లాడుతు మా పాఠశాల నుండి గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందిన మొట్టమొదటి విద్యార్దిని కావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. టీచర్ కల్పన మాట్లాడుతు గుంజి నవ్యశ్రీ ప్రతిభ కలిగిన అమ్మాయి అని ప్రశంసించారు.ఈ సందర్బంగా ఆవిద్యార్దినికి గురువులు ఆశీర్వచనాలు అందించారు. ఈకార్యక్రమంలో విద్యార్దులు,పేరెంట్స్ పాల్గోన్నారు.

## కృత్రిమ గర్భధారణపై రైతుల్లో అవగాహన పెంచాలి



**కోవూరు జూలై 15 ప్రభాతవార్త :** మేలైన జాతి దూడల ఉత్పత్తి కొరకు పాడి రైతుల్లో కృత్రిమ గర్భధారణపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో సోమవారం కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించి పశు సంవర్ధక శాఖ సహాయకులకు కృత్రిమ గర్భధారణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతులు పశు సంవర్ధక శాఖ అందిస్తున్న వివిధ పథకాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచుకోవాలన్నారు. అదేవిధంగా పాల ఉత్పత్తి పెంచేందుకు గానూ మేలుజాతి పశు గ్రామ విత్తనాలను కూడా సబ్సిడీపై అవదజేస్తున్నామని, వీటిని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ద్రవ నత్రజని క్యాన్, వీర్య నాళికలు, తదతర విషయాలపై వారికి ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సజ్జాద్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భారీ అన్నదానం



**కోవూరు జూలై 15 ప్రభాతవార్త :** కోవూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి మాతృమూర్తి చేజర్ల ఆదిలక్ష్మమ్మ 8వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు ఉన్నారు.

## మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం నుండి సాయం అందిస్తాం



**రాపూరు,జూలై15ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా డక్కిలి మండలంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతూ అనారోగ్యంతో మృతి చెందిన బాలిక షేరినా(11) కుటుంబానికి ప్రభుత్వం నుండి సాయం అందజేస్తామని డక్కిలి తహశిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. రెండు రోజుల క్రింతం అనారోగ్యంతో చెన్నైలో చికిత్స పొందుతూ మృతి చెందిన బాలిక షేరినా మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకునేంత వరకు మృతదేహాన్ని ఖననం చేయమని, బాలిక కుటుంబసభ్యులు,ప్రజా సంఘాలు తీర్మనించి ఆందోళన చేయడంతో స్పందించిన తిరుపతి జిల్లా కలెక్టర్ బాలిక కుటుంబసభ్యులతో మాట్లాడాలని డక్కిలి తహశిల్దార్‌ను బాలిక స్వగ్రామమైన రాపూరుకు పంపించారు.దీంతో ఆయన రాపూరుకు చేరుకోని బాలిక కుటుంబసభ్యులతో మాట్లాడారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమనివారికి ప్రభుత్వం నుండి సాయం అందిస్తామని కలెక్టర్ సందేశాన్ని వినిపించారు. అయితే సాయం చేస్తే తమబిడ్డ తిరిగి వస్తుందా అని బాలిక తల్లితండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయంమరే తల్లితండ్రులకు జరగకుండా ఇందుకు భాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బాలిక తల్లికిప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,రూ. 25లక్షల పరిహారం అందించాలని, 2 ఎకరాల సాగు భూమి, ఇంటి స్థలం,ఇళ్ళు మంజూరు చేయాలని తమకు వున్న మరో ఇద్దరి బిడ్డలకు కార్పోరేట్ విద్య అందించాలని వారు డిమాండ్‌చేసి ఈ మేరకు వినతి పత్రాన్ని తహశిల్దార్‌కు సమర్పించారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లి వారికిన్యాయం చేస్తానని ఆయన తెలిపారు. బాలిక కుటుంభ సభ్యుల తరపున యంఆర్‌ఫిఎస్ జిల్లా ఆధ్యక్షడుసూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ,యం.ఎస్.పి ఉపాధ్యాక్షుడు పందింటి అంబేద్కర్ మాదిగ,తిరుపతి జిల్లా యంఆర్‌పిఎస్ ఆధ్యక్షుడు వేలూరు రాజేంద్ర మాదిగ,నాయకులు పులికుంట్ల గోపి, మంగళపురి సురేష్ మాదిగ,పల్లిపాటి రవి,కంటిపల్లి మణి, చిగురుపాటి శివ,రాపూరు మండల యంఆర్‌పిఎస్ నాయకులు చింతగుంట అంకయ్య,పచ్చిగళ్ల ప్రేమ్‌కుమార్,పచ్చిగళ్ల పెంచలయ్య,మంగళపురి వెంకటేశ్,ఆదూరి దేవరాజ్,పాముర్తి దేవ అశీర్వాదం,విజయ్,బాబు,పెంచలయ్య,శ్రీనివాసులు,రాజా తదితరులున్నారు.

## రాపూరులో వసతి గృహాలు తనిఖీ చేసిన సోషల్‌వేల్ఫేర్ డిడి



**రాపూరు,జూలై15ప్రభాతవార్త :** రాపూరులోని ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహం, సోషల్‌వేల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ నెల్లూరు డిప్యూటీ కమీషనర్ వై.వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థులకు అందుతున్న ఆహర పదార్థల రోజు వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల అరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని అవసరమైతే ప్రభుత్వ వైద్యశాల వైద్యులను సంప్రదించాలన్నారు. వసతి గృహ్యాల ప్రాంగణాలు ఎల్లప్పుడూ శుభ్రంగా వుండేలా చూడలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాన్నారు. అనంతరం విద్యార్థుల తల్లితండ్రులు,విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాలుర వసతి గృహం అధికారిణి బి. కామేశ్వరమ్మ, ఎస్సీ బాలికల వసతి గృహం అధికారిణి జె.స్వప్న,తదితరులున్నారు.

## టీం సేవియర్స్ ప్రణీత్‌కు జాతీయ అవార్డు



**కావలి, జులై 15 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సేవియర్స్ వాలెంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు నల్లిపోగు ప్రణీత్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నాడు. భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (బిహెచ్‌ఆర్‌సి) వ్యవస్థాపక దినోత్సవం సందర్బంగా సోమ వారం తమిళనాడులో ప్రముక పర్యాటక కేంద్రం ఊటీలో నిర్వహించిన రాష్ట్రీయ సమాజ్ సేవా అవార్డును అందజేశారు. ఈ అవార్డుకు దేశ వ్యాప్తంగా నలుగురిని ఎంపిక చేయగా వారిలో ప్రణీత్ ఒకరు కావడం చెప్పుకోదగ్గ విశేషం.కావలి బావుటాను ఎగురవేసిన ఘనత ప్రణీత్‌కు దక్కింది. ప్రణీత్ 2018 సంవత్సరంలో విద్యార్థిగా వున్నప్పుడు సేవియర్స్ వాలెంటరీ ఆర్గనైజేషన్ స్థాపించారు. టీం సేవియర్స్‌గా గుర్తింపు పొందిన ఈ సంస్థ ద్వారా పేద రోగుల సహాయార్ధం దాదాపు 80 లక్షల రూపాయలు క్రౌడ్ ఫండింగ్ ద్వారా సేకరించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనేక మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. రక్త సేకరణ విభాగంలో రెడ్‌క్రాస్ ద్వారా రాష్ట్ర గవర్నర్ బంగారు పతకాన్ని పొందారు. ప్రతి రోజు అభాగ్యులకు ఆహార పదార్థాల వితరణ, తరచుగా మహిళా సాధికారత, కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ సంస్థలో 200 మంది సభ్యులు వున్నారు. పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో.టీం సేవియర్స్ వ్యవస్థాపకుడు నల్లిపోగు ప్రణీత్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో ముందుకు నడుస్తున్నానన్నారు. మద్యనియంత్రణ శాఖ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తన తండ్రి నల్లిపోగు ప్రభాకర్, తల్లి విజయభారతి బాల్యం నుండి ప్రముఖ హీరో, సాధారణ కానిస్టేబుల్ కుమారుడు ప్రస్తుత డిప్యూటీ సియం పవన్‌కళ్యాణ్ గురించి చెబుతుండేవారన్నారు. ఆయన లాగే స్వయంకృషితో ఎదగాలని, సమాజ సేవకు అంకితం కావాలని తన తల్లిదండ్రులు చెప్పే వారన్నారు. అదే స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలతో ముందుకు నడుస్తున్నానన్నారు. తనను ప్రోత్సహిస్తున్న కావలి ప్రజలకు, టీం సేవియర్స్ సభ్యులకు అంకితం చేస్తున్నానని తెలిపారు.

## కండలేరులో జడ్‌పి ఉన్నతపాఠశాలలో విద్యాసామగ్రీ పంపిణీ



**కండలేరుడ్యాం(రాపూరు),జూలై15ప్రభాతవార్త :** మండలంలోని కండలేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం విద్యాసామగ్రీ పంపిణీ చేశారు. పాఠశాలలోని ఆంగ్ల ఉపాధ్యాయుడు కోండూరు సుబ్బారావు మిత్రుడైన పేరు చెప్పుకోవటానికి ఇష్టఫడని దాత ఒకరు ఈ విద్యాసామగ్రీ పంపిణీ చేశ్శారు. ఈ సందర్బంగా రూ. 20వేలు విలువైన నోట్‌బుక్స్, డ్రాయింగ్ బుక్స్,కాఫీ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.సుబ్బలక్ష్మీ,పలువురు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు జూలై 15 ప్రభాతవార్త :** కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం అదనపు తరగతి గదుల నిర్మాణానికి గానూ స్లాబ్ వేసే కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి విద్యాకమిటీ చైర్మన్ సునీల్‌తో కలిసి నిశితంగా పరిశీలించారు. చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మొత్తం 2.40 కోట్ల వ్యయంతో అదనపు గదుల నిర్మానానికి గానూ ఈ పథకం కింద నిధులు మంజూరు కావడంతో ప్రస్తుతం రెండవ ఫ్లోర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## సర్వే పారదర్శకంగా నిర్వహించాలి




**కోవూరు జూలై 15 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 18వ తేది నుంచి ఆగస్టు 2వ తేది వరకు నిర్వహిస్తున్న సర్వేను పారదర్శకంగా నిర్వహించేలా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఎల్‌సీడీసీ కార్యక్రమంపై ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు శిక్షణా శిబిరం నిర్వహించారు. సర్వే చేపట్టే ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటి గోడ మీద మార్కింగ్ కూడా వేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీపీఎంఓ నరసారెడ్డి ఈ సర్వే గురించి ఆరోగ్య సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, సూపర్‌వైజర్లు, తదితరులు ఉన్నారు.

## కౌలు రైతు కార్డుల వలన అనేక ఉపయోగాలు



**కోవూరు జూలై 15 ప్రభాతవార్త :** వ్యవసాయాన్ని సాగుచేసే కౌలు రైతులు పొలాలను లీజుకు తీసుకుని వారు చేసే సమయంలో ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా పంట నష్టం జరిగితే పరిహారం పొందడానికి ఈ కార్డులు ఎంతో ఉపయోగపడతాయనిమండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి అన్నారు. కోవూరు గ్రామ పంచాయతీలోసోమవారం కౌలు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు వారు పండించిన ధాన్యాన్ని విక్రయించడానికి ఈ కార్డులు ఎంతో అవసరమన్నారు. అదేవిధంగా పంట భీమా చేసేందుకు ఈ కౌలు రైతు కార్డులు ఉన్న వారు మాత్రమే అర్హులన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పొలాలను లీజుకు తీసుకుని సాగు చేసే కౌలు రైతులంతా ఈ కౌలు రైతు కార్డులు పొందాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. . ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు , రైతులు ఉన్నారు.

## పోలేరమ్మ గుడి వద్ద దళితుల్ని ఇబ్బందులు పెడుతున్నారు
## ఆర్డీవో, ఎమ్మెల్యేలకు అర్జీ ఇచ్చిన దళితులు



**కావలి, జులై 15 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని బోగోలు దళితవాడలో పోలేరమ్మ గుడి వద్ద దళితుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని దళితులు వాపోయారు. సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో దళితులు పాల్గొని ఆర్డీవో శీనానాయక్, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడారు. బోగోలు దళితవాడలో 150 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న పోలేరమ్మ గుడి వద్ద పక్క గ్రామస్తులైన యాదవులు మా గుడిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఆ గుడిని తాము అభివృద్ధి చేసుకున్నామన్నారు. గుడి పక్కన కూడా హద్దు రాళ్లు నాటారని, గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తున్నారన్నారు. తాము సంయమనం పాటిస్తూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీని అందజేసినట్లు తెలిపారు. రెండు రోజులలో న్యాయం చేస్తామని అధికారులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి, కుందుర్తి బాబు, వెంకటరావు, కుందుర్తి సుజాత, దళితవాడ దళితులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదు న్యాయమూర్తి శోభ



**కావలి, జులై 15 ప్రభాతవార్త :** ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధించడం జరుగుతుందని లోక్‌అదాలత్ చైర్మన్, న్యాయమూర్తి యం.శోభ తెలిపారు. కావలి మండల న్యాయసేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో కావలి న్యాయవాద గుమస్తాల హాలులో సోమవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో న్యాయమూర్తి శోభ ముఖ్యఅతిధిగా పాల్గొని హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధారణ వల్ల ప్రాణరక్షణ వుంటుందన్నారు. తలకు గాయాలు తగలకుండా రక్షించకోవచ్చునన్నారు. ఈ సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, స్పెషల్ మేజిస్ట్రేట్ పి.పరుశురాం, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.సురేంద్రరెడ్డి, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి కొండయ్య, న్యాయవాద గుమస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్వానంగా దగదర్తి : తడకలూరు ఆర్అండ్బి రోడ్డు



**దగదర్తి, జులై 15 ప్రభాతవార్త :** దగదర్తి గ్రామం నుండి తడకలూరుకు వెళ్లే ఆర్అండ్బి రోడ్డు పూర్తి స్థాయిలో దెబ్బతిని అధ్వానంగా వుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక వర్షం వస్తే ఈ రోడ్డు పరిస్థితి చెప్పనక్కరలేదు. ఈ రోడ్డు గుంతలలో నీరు చేరి బురదమయమై వుంటుంది. ఈ బురదలో ప్రజలు నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎక్కడ జారిపడతామోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్రవాహనదారులకు ఎక్కడ గుంతో తెలియక నానా అవస్థలు పడుతున్నారు. ఆ గుంతలలో పడి గాయాలపాలైన వారు కూడా వున్నారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఈ రోడ్డు రొచ్చురొచ్చుగా మారింది. బురద రోడ్డులో నడవలేక పాదాచారులు నరకయాతన పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని దగదర్తి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కావలిలో మాయమైపోయిన కాలువలు, గుంతలు, వాగులు, దిబ్బలు వెలికితీయాలి !

### ఆర్డీవోను కలిసిన పాతవూరు రైతులు



**కావలి, జులై 15 ప్రభాతవార్త :** కావలిలో మాయమైపోయిన కాలువలు, గుంతలు, వాగులు, దిబ్బలు, అన్ని వనరుల ఆక్రమణలపై చర్యలు చేపట్టాలంటూ కావలి పాతవూరు నుంచి ఆరు ట్రాక్టర్లలో, ద్విచక్రవాహనాలలో రైతులు సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయ గ్రీవెన్స్‌డేలో పాల్గొని వినతి పత్రం అందజేశారు. గ్రీవెన్స్‌డేలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కూడా వినతి పత్రం అందజేశారు. పాతవూరు ప్రాంతానికి చెందిన జనిగర్ల మనోహర్ యాదవ్, 2వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ గుండ్లపల్లి రమణయ్య యాదవ్, 5వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ చిలకపాటి శ్రీనివాసులు నాయకత్వంలో దాదాపు 150 మంది పైచిలుకు రైతులు ప్రదర్శనగా తరలివచ్చి ఆర్డీవోకు, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. కావలి పట్టణంలోని అన్నంరాజువారిగుంట, కంచరాం గుంట, కావిలమ్మ చెరువు, కావులేరు గుంట, కస్తూరి గుంట, పక్కిలిగుంట, కుమ్మరి గుంట, లచ్చారెడ్డి గుంట, పులారి గుంట, అయిపిరెడ్డి గుంట, చింతలగుంట, దెయ్యాల దిబ్బ, యానాదుల స్మశానం, కావలి చెరువు నుంచి పారే పారుదల కాలువలన్ని, తుమ్మలపెంట రోడ్డుకు ఇరువైపుల కాలువలు, వాగులు మాయమైపోయాయని వారు వాపోయారు. కావలి పట్టణ పరిధిలో ప్రభుత్వ భూములను, పంట కాలువలను, వాగులను, వంకలను, గుంటలను ఆక్రమించి లేఅవుట్లు వేశారన్నారు. ప్లాట్ల రూపంలో అమ్ముకొని కోట్లలో సొమ్ము చేసుకున్నారన్నారు. ఇవన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాగా వర్షాలు పడితే కావలి పాతవూరు మునకకు గురవుతుందన్నారు. మోకాలు లోతులో రాకపోకలు సాగించాల్సిన దుస్థితి దాపురిస్తోందన్నారు. అక్రమ లేఅవుట్లదార్లపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ గుంటల్ని, కాలువల్ని, భూముల్ని, పంట కాలువలు, వాగులను కబ్జాదారుల నుంచి బయటకు తీసి పరిరక్షించాలని కోరారు. కావలి పట్టణంలోని సహజ వనరులను కాపాడాలని రైతులు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## నిరంతర విద్యుత్



**నెల్లూరు, జులై 14, ప్రభాతవార్త - వైద్యం :** బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగకి నిరంతర విద్యుత్‌ని అందించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశామని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ విజయన్ తెలిపారు. సోమవారం నగరంలోని బారా షాహిద్ దర్గాని విజయన్ దర్గాను సందర్శించి ఏర్పాట్లలను పరిశీలించా రు. మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు రూరల్స్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జిల్లా కలెక్టర్ల సూచనలు మేరకు దర్గాలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు నాలుగు 315 కెవిఏ ట్రాన్స్పార్మర్స్, ఒక 250 కేవీఏ ట్రాన్స్పార్మర్స్, ఐదు 160 కేవీఏ ట్రాన్స్పార్మర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. 125 కెవిఏ డిపార్మెంటల్ జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 2200 కెవిఏ సామర్థ్యంతో నిరంతర విద్యుత్‌కు అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్ఈ తెలిపారు. గత 10 రోజుల నుంచి ఐఈ సెక్షన్ సిబ్బంది దర్గాలో పనులు చేస్తున్నారని తెలిపారు. అలాగే షాపులు పెట్టుకునే వాళ్లు ఖచ్చితంగా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి షాప్ ఎర్తింగ్ చేసుకున్నారా లేదా అని షాప్ పరిశీలిస్తున్నామని తెలిపారు. పండుగ జరిగినన్ని రోజులు మా సిబ్బందికి మూడు షిఫ్టలతో డ్యూటీలు వేసామని తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు ఒక షిఫ్ట్, సాయంత్రం పీక్ లోడ్ అందరూ లైటింగ్ ఉపయోగిస్తారు. కాబట్టి ఆ పీక్ లోడ్ అందరూ లైటింగ్ ఉపయోగిస్తారు. కాబట్టి ఆ పీక్ లోడ్‌లో అదనంగా ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్స్ ఎనిమిది మంది సిబ్బంది పెట్టామని మా విద్యుత్ స్టాల్ నందు రిసెప్షన్ కౌంటర్ ఓపెన్ చేస్తున్నామని అక్కడ ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒక జూనియర్ ఇంజనీరు ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్స్, ఎనిమిది మంది సిబ్బంది పెట్టామని మా విద్యుత్ స్టాల్ నందు రిసెప్షన్ కౌంటర్ ఓపెన్ చేస్తున్నామని అక్కడ ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒక జూనియర్ ఇంజనీరు ఇద్దరు స్టాప్ ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ 5 రోజులు ఐఈ సెక్షన్ సిబ్బంది అంత దర్గా ప్రాంగణంలోనే ఉండాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా విద్యుత్ సరఫరాలో ఎటువంటి చిన్న అంతరాయం కూడా కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ నారాయణ, అనీల్, లైన్ ఇన్స్పెక్టర్స్ మధు, నారాయణ పాల్గొన్నారు.

## అరాచక శక్తులు దుష్ప్రచారం చేస్తున్నాయి

### వీరి ఆగడాలు సాగనీయ్యం

### టిడిపి సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి



**నెల్లూరు అర్బన్, జులై 15, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్‌లోని కోడూరుపాడు గ్రామ సమీపంలోని ఏటి పోరంబోకు భూముల్లో స్థలాలు ఇస్తుంటే కొందరు ఓర్వలేని అరాచక శక్తులు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం వినతి పత్రం అందజేశారు. వైసిపి నేతలు ఆనం విజయ్ కకుమార్ రెడ్డి, కోడూరుపాడు గ్రామంలో ఉన్న ఓ నేత కలిసి ఈ భూములపై కన్నేసి రకరకాల కుయుక్తులకు పాల్పడుతున్నారన్నారు. 2008లో ఏటి పోరంబోకు భూముల్లో 2400మందికి పట్టాలు ఇచ్చారని, వాటిలో 600 మందికి స్థలాలు చూపించామన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు చూపించాల్సి ఉందని ఆనం వవిజయ్ కుమార్ రెడ్డి మద్దతుతో ఓ వ్యక్తి ఈ భూమిలో కొంత భాగం తనదంటూ దొంగ పట్టా సృష్టించి గతంలో కోర్టుకు కూడా వెళ్లారన్నారు. అన్ని విషయాలు అప్పటి కలెక్టర్‌ల దృష్టికి తీసుకు వచ్చామని వారు కూడా సానుకూలంగా స్పందించారన్నారు. పేదలకు పట్టాలు పంపిణీ చేసే సమయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైసిపికి దూరం జరిగిన తర్వాత ఆ భూముల్లో నాటిన రాళ్లను అప్పటి అధికార పార్టీ నేతలు తొలగించారన్నారు. ఈ విషయాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డితో పాటు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి అప్పుడు తీసుకుని వెళ్తే ఆయన సానుకూలంగా స్పందించి టిడిపి అధికారంలోకి రాగానే పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం పేదలకు భూములను పంచేందుకు రాళ్లు నాటుతుంటే ఆనం విజయ్ కుమార్ రెడ్డితో పాటు కోడూరుపాడు గ్రామంలో ఉన్న ఒక వైసిపి నాయకుడు దీనిని జీర్ణించుకోలేక అవాస్తవాలు ప్రచారం చేయిస్తున్నారన్నారు. వాస్తవాలను ప్రస్తుతం కలెక్టర్‌కు తెలియజేసే అందుకే తాము కోడూరుపాడు గ్రామస్తులతో కలిసి మొత్తం విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు విన్నవించామన్నారు. వైసిపి కాంగ్రెస్ పార్టీ అరాచక నేతల ఆగడాలు కోడూరుపాడు గ్రామంలో సాగమని హెచ్చరించారు. చిరంజీవి గౌడ్‌తో పాటు పెద్ద ఎత్తున స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## అఖిల పక్ష నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం



**నెల్లూరు అర్బన్, జులై 15, ప్రభాతవార్త :** ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్, సిపిఐ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సుయ్యద్ సిరాజ్ రాష్ట్ర మైనారిటీ జెఎసి నాయకులు షేక్ ఆసిఫ్ భాషా మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు హజ్రత్ టిపు సుల్తాన్ విగ్రహం నెల్లూరు నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. కానీ కొందరు బిజేపి నాయకులు విగ్రహం ఏర్పాటుకు అడ్డు పడి టిప్పుసుల్తాన్ మీద అబద్ధపు ప్రచారం చేయడం దుర్మార్గం. మలబార్ యుద్ధంలో హిందువుల మీద దాడి చేసి హత్యాకాండ చేశారని చరిత్రను వక్రీకరిస్తున్నారు. 15 వ శతాబ్ధంలో మలబార్లో సముద్రము తీరాన అనేక దేశాల నుండి వ్యాపారస్తులు వచ్చి ఆకాలమలోనే బాగా అభివృద్ధి చెందింది. ఎక్కువగా అరబ్బులు మలబార్‌కు విచ్చేసి వ్యాపారం చేసేవారు. 17వ శతాబ్ధంలో దక్షిణ మలబార్‌లో అలి రాజు ఆధీనంలో ఉండేది. ఉత్తర మలబార్‌లో పలక్కడ తరూర్ స్వరూపం అనే హింధూ రాజు ఆధీనంలో ఉండేది. జామెరిన్ ఆఫ్ క్యాలికట్ అనే హిందూ రాజు పలక్కడ్‌లో ఉన్న హిందూ రాజు మీదా దండయాత్ర చేస్తే అప్పుడు పలక్కడ్ రాజు మైసూర్ రాజు హైదర్ ఆలీ సహాయం కోరారు. అప్పుడు హైదర్ అలీ తన సైన్యంతో పలక్కడ్ హిందూ రాజును మద్దతుగా జామెరీన్ హిందూ రాజుతో యుద్ధం చేసాడు. అప్పుడు జామెరిన్ రాజు బ్రిటిష్ వారి సహాయంతో హైదర్ అలీతో యుద్ధం చేసాడు. అయినా హైదర్ అలీ యుద్ధంలో గెలిచి పలక్కడ్ హిందూ రాజును తిరిగి అప్పగించాడు. పలక్కడ్ కోటను హైదర్ ఆలీ పునర్నిర్మించి కోటలో 15వ శతాబ్ధం నాటి హనుమాన్ దేవాలయం ఉంటే దాన్ని అభివృద్ధి చేసి ఇప్పటికీ కోటలో హనుమాన్ దేవాలయం ఉంది. శ్రీ రంగ పట్నంలో ఉన్న టిప్పు సుల్తాన్ కోటలో ఇప్పటికీ ప్రాచీన దేవాలయం ఉంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ రాజ్యాంగంలో టిప్పు సుల్తాన్ చరిత్ర గురించి ఆయన చిత్రంతో సహా రాసి ఉన్న మాట గుర్తు చేసుకొని టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షుడు మౌలానా అబ్దుల్ అజీజ్, మైనారిటీ నాయకులు ఉమర్ ఫరూక్, సయ్యద్ బాబు, మొహమ్మద్ షాహుల్, ముదవర్తి బాబు, అబ్దుల్ రెహెమాన్, షంషీర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 15 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని జెండా చెట్టు సెంటర్‌లో పీర్ల చావిడి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు. చావిడి, దర్గా, మసీదు కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ట్రంకురోడ్డులో వున్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే కావ్య నివాళులర్పించారు. చావిడిలో నిర్వహించిన ప్రార్దనలలో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. మొహరం ఆవిర్భావం, విశిష్టత, ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యే కావ్య అద్భుతంగా మాట్లాడి అందరి ప్రశంసలు అందుకున్నారు. అన్నదాన ఆయనే స్వయంగా వడ్డించారు. అందరిని పేరుపేరున పలకరించారు. వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, మహిళా అధ్యక్షురాలు అర్షియాబేగం, టిడిపి, బిజెపి, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరుపేటలో దొంగతనం



**అల్లూరు, జులై 15 ప్రభాతవార్త :** అల్లూరుపేటలో పల్లబోలు శ్రీనివాసులరెడ్డి కుటుంబ సభ్యులతో తిరుమల దర్శనానికి వెళ్లగా ఆదివారం అర్ధరాత్రి ఇంటి తలుపులు పగులగొట్టి దొంగలు 18 సవర్ల బంగారు, లక్షా 75 వేల రూపాయల నగదును చోరీ చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అల్లూరు ఎస్ఐ శ్రీనివాసరెడ్డి సంఘటనకు వెళ్లి నెల్లూరు నుండి క్లూస్‌టీం నుండి పిలిపించి ఇంటి లోపల పరిసరాలను, వేలిముద్రలను సేకరించారు. త్వరితగతిన దొంగలను పట్టుకుంటామని అల్లూరు ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## చక్రాల వారి ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం, పుస్తకాలు పంపిణీ




**నెల్లూరు టౌన్, జులై 15, ప్రభాతవార్త :** చక్రాల వారి ట్రస్టు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరం బాలాజీ నగర్‌లోని గీతామయి వృద్ధాశ్రమంలో అన్నదాన, పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ట్రస్టు ధర్మకర్తలు ఆదిశంకర ధ్యాన మందిర సభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ స్వామి సమయానందనాథ తమ ట్రస్టు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గత సంవత్సరం ఆత్మకూరు బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. సోమవారం గీతామయి ఆశ్రమంలో వృద్దులు, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మేనేజింగ్ ట్రస్టీ చక్రాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అన్నప్రసాద వితరణతో పాటు గీతామయి బాలల ఆశ్రమం విద్యార్థులకు నోటు పుస్తకాలు, కలములు అందజేశామని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ట్రస్టు తరుపున పేద విద్యార్ధులకు వృద్ధాశ్రమం పేద బ్రాహ్మణ వివాహములకు ఉపనయనములకు వైద్యపరంగా ఆర్థిక సహాయములు అందిస్తున్నామని అన్నారు. గత సంవత్సరం 22 మంది విద్యార్థులకు కాళహస్తి వృద్ధాశ్రమానికి వైద్య పరంగా ఇద్దరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.2లక్షల 50 వేలు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ధర్మకర్తలకు ధ్యానమందిర సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గీతామయి ఆశ్రమంలో అన్ని ఏర్పాట్లు చేసి తమకు సహకరించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు పారగురు వెంకట శ్రీధర శర్మ, అన్నవరం సత్యనారాయణ, గన్నవరం ప్రభాకర్ శర్మ, ఒంగోలు సుధాకర శర్మ, రామాయణం మణిశంకర్ శర్మ, ములుముడి ఉదయ్ కుమార్ శర్మ, చక్రాల లక్ష్మీ రమణ మూర్తి, వంకదారి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. ధ్యాన మందిర అధ్యక్షులు పారగురు వెంకట శ్రీధర్ శర్మ వందన సమర్పణ చేసి అందరికి అభినందనలు తెలిపారు.

## సోమిరెడ్డిని కలిసిన మనం ఫౌండేషన్ అధినేత



**వింజమూరు, జులై15, ప్రభాతవార్త :** మనం ఫౌండేషన్ అధినేత, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, అంకినపల్లి శివశంకర్‌రెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సోమిరెడ్డి మన్నేటి వెంకటరెడ్డి ఉదయగిరి నియోజకవర్గానికి అందించిన సేవలను కొనియాడారు. అన్న క్యాంటీన్ , పెళ్ళికానుకలు తదితర అంశాలను ప్రస్తావించి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు.

## గంగవరం గ్రామ పంచాయితి కార్యాలయము

ఆర్.ఓ.సి.నెం.01/2024 **టెండరు ప్రకటన** తేది: 15-07-2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం, గంగవరం గ్రామ పంచాయితీకి 2024-2025 సం॥నకు ఈ క్రింది షెడ్యూల్లో తెలిపిన సిబ్బందిని సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండర్లలో పాల్గొనదలచిన వారు తేది22-07-24 సోమవారం ఉదయం10:30 గం॥ నుండి మధ్యాహ్నం 3:00 గం॥ వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడును.సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30గం॥లకు హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరాలు కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

| వ.నెం | టెండర్ వివరములు | టెండర్ ధరావత్తు |
|---|---|---|
| 1 | తేది 01.04.2024 నుండి 31.03.2025 వరకు గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుద్య పనులు నిర్వహణకు ప్రతి నిత్యం (1) మందిని, వీధి విద్యుత్ దీపముల నిర్వహణకు (1) మరియు రక్షిత మంచి నీటి సరఫరా (1) మందిని చొప్పున మొత్తం (3) మందిని నెలసరి వేతనముతో పని చేయుటకు ఒక నెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండర్ దాఖలు చేయగలరు. (షరతులు వర్తించును). GO MS NO.551, Dt 27.03.1999 నిభందనలుకు లోబడియుండవలెను. | 150 |

పంచాయితీ కార్యదర్శి, గంగవరం గ్రామ పంచాయితీ, కోవూరు మండలం.

## పోతిరెడ్డిపాళెం గ్రామ పంచాయితి కార్యాలయము

ఆర్.ఓ.సి.నెం.01/2024 **టెండరు ప్రకటన** తేది: 15-07-2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం, పోతిరెడ్డిపాళెం గ్రామ పంచాయితీకి 2024-2025 సం॥నకు ఈ క్రింది షెడ్యూల్లో తెలిపిన సిబ్బందిని సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండర్లలో పాల్గొనదలచిన వారు తేది22-07-24 సోమవారం ఉదయం10:30 గం॥ నుండి మధ్యాహ్నం 3:00 గం॥ వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడును.సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30గం॥లకు హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరాలు కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

| వ.నెం | టెండర్ వివరములు | టెండర్ ధరావత్తు |
|---|---|---|
| 1 | తేది 01.04.2024 నుండి 31.03.2025 వరకు గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుద్య పనులు నిర్వహణకు ప్రతి నిత్యం (4) మందిని, వీధి విద్యుత్ దీపముల నిర్వహణకు (1) మరియు రక్షిత మంచి నీటి సరఫరా (1) మందిని చొప్పున మొత్తం (6) మందిని నెలసరి వేతనముతో పని చేయుటకు ఒక నెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండర్ దాఖలు చేయగలరు. (షరతులు వర్తించును). GO MS NO.551, Dt 27.03.1999 నిభందనలుకు లోబడియుండవలెను. | 250 |

పంచాయితీ కార్యదర్శి, పోతిరెడ్డిపాళెం గ్రామ పంచాయితీ, కోవూరు మండలం.

## సచివాలయానికి ఫోటోలు పంపిణీ



**అనంతసాగరం, జులై15, ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు సచివాలయానికి స్థానిక టిడిపి నాయకులు వల్లూరు శ్రావణి జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ ఫోటోలను అందజేశారు. పంచాయతీ కార్యదర్శి అరుణ్, సచివాలయ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి "నిమ్మల" ను కలిసిన టిడిపి నేతలు



**వింజమూరు, జులై15, ప్రభాతవార్త :** రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడును వింజమూరు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు మహబూబ్‌బాషా, ఎరుకల నాయుడు, డి.శ్రీనివాసులు, ఆరికొండ శ్రీనివాసులు కలిసి వింజమూరులో నెలకొన్న తాగునీటి సమస్యను గురించి తెలిపారు.

## సోమిరెడ్డి ని కలిసిన పల్లా



**వింజమూరు, జులై15, ప్రభాతవార్త :** సర్వేపల్లి ఎమ్మెల్యే ,మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ సోమిరెడ్డిని కిలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నేతృత్వంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు తాగు,సాగునీరు అందించాలని ఇరిగేషన్ మంత్రికోరామన్నారు. ఈకార్యక్రమంలో కోడూరు నాగిరెడ్డి, నీలం పెరుమాళ్ళు, బాసం ఎరుకల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఒరిగిన బస్సు : తప్పిన ప్రమాదం



**వింజమూరు, జులై15, ప్రభాతవార్త :** పామూరు నుండి నెల్లూరుకు వెళుతున్న ఆర్టీసి బస్సు సోమవారం చెరువుకట్ట మలుపు వద్ద రోడ్డు నిర్మాణపనుల్లో భాగంగా తోలిన మట్టిలోకి కూరుకుపోయింది. డ్రైవర్ చాకచక్యంగా ఒరిగిన బస్సును అదుపు చేయడంతో బస్సులోని ప్రయాణీకులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

## బోగోలులో మొహరం వేడుకలు

**బిట్రగుంట, జులై 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులో మంగళవారం మొహరాన్ని పురస్కరించుకుని నేటి నుండి రెండు రోజుల పాటు పీర్ల పండుగను ముస్లిం సోదరులు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా పీర్ల చావిడిలను విద్యుత్ దీపాలతో అలంకరించి అగ్నిగుండాలు ఏర్పాటు చేసి వాటిలో భక్తిశ్రద్ధలతో పీర్లను ఎత్తుకుని ఊరేగింపులు నిర్వహిస్తున్నారు.

## నిర్ణీత సర్టిఫికెట్లతో తప్పనిసరిగా సదరంకు హాజరు కావాలి



**కోవూరు జులై 15 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సదరం ఆరోగ్య పరీక్షా కేంద్రానికి వచ్చే రోగులు వారికి సంబంధించిన నిర్ణీత ధృవపత్రాలు, సర్టిఫికెట్లతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆర్థోఫిజీషియన్ డాక్టర్ అమృత తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన సదరం ఆరోగ్య క్యాంపుకు 15 మంది రోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి నిశితంగా పరీక్షలు నిర్వహించారు. ఫిజీషియన్ కిషోర్, తదితరులు ఉన్నారు.

## ఎడ్యుకేషనల్ హబ్‌గా వెంకటాచలం



**వెంకటాచలం జూలై 15 ప్రభాతవార్త** మాజీ భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడు చొరవతో అనేక కేంద్రా విద్యా సంస్థలను వెంకటాచలంకు తీసుకోని రావడం జరిగిందని,తద్వారా వెంకటాచలం విద్యా హబ్‌గా తయారైందని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నా రు. వెంకటాచలంలోని ఎర్రగుంట వద్ద ఉన్న కమ్యూనిటి హల్‌లో మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్ధులకు విద్యా కీట్లు పంపిణీ చేశారు.అనంతరం సోమిరెడ్డి మాట్లడుతూ ఒక్క మెడికల్ కళశాల తప్ప అన్ని రకాల విద్యా సంస్థలు కేంద్రగా మారిందన్నారు.జాతీయ స్దాయిలో సంస్ధలు ఈ ప్రాంతాములో తయారు కావడం మనందరికి గర్వకారణం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విద్యా రంగానికి అత్యంత ప్రాధన్యాత ఇస్తుందన్నారు.విద్యా రంగములో ఉన్న అన్ని సదుపాయాలు సద్వినియోగం చేసుకోవలన్నారు.గత ప్రభుత్వ లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్ధిక సంక్షోభంలోకి నెట్టిందన్నారు.పరిస్దితులను గాడిలో పెట్టడానికి అరుపేరగని పోరాటం ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు చేస్తున్నారు.ప్రతి విద్యార్ధికి ఉజ్వల భవిష్యత్ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈకార్యక్రములో ఏపిసి ఉషారాణి,మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్,కుంకాల నాగేంద్ర ప్రసాద్,బోమ్మి సురేంద్ర,రాదాకృష్టనాయడు,మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయడు,తదితరులు పాల్గోన్నారు.

**తెలుగు అధ్యయన కేంద్రాన్ని పరిశీలించిన సోమిరెడ్డి** వెంకటాచలంలోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరిశీలించారు.తెలుగు అధ్యాయన కేంద్రానికి కావలని అవసరాలు ఏర్పాటు చేస్తామన్నారు.నూతనంగా తెలుగు అధ్యాయన కేంద్రములో కరెంట్ లేదని తెలపడంతో విద్యుత్‌శాఖ అదికారులకు వెంటనే కరెంట్ మంజూరు చేయాలని సోమిరెడ్డి సూచించారు.తెలుగు ప్రాచీన విశిష్ట అద్యాయన కేంద్రములో గురించి డైరక్టర్ సోమిరెడ్డికి వివరించారు.

## మొహరం పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి రూరల్, జూలై 15 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామంలో మొహరం పర్వదినం సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) పాల్గొని పీర్ల చావిడిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ముస్లిం సోదరులు, గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి ఆయనను సత్కరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడారు. మొహరం పండుగను ప్రతి చోట హిందూ, ముస్లింలు సోదరభావంతో జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు గురించి, పండుగ విశిష్టతను గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాయుడు రాంప్రసాద్, కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, ముస్లిం సోదర, సోదరీమణులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.




## నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఎలక్షన్






**బుచ్చి జూలై 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జిఎం. విజయబాస్కర్‌రెడ్డి, ఎజిఎం కె.రవివర్మ సూచనల మేరకు ప్రిన్సిఫల్ ఎస్‌కె.ఇస్మాయిల్,రాయ్ సోషల్ క్లబ్ నేతృత్వంలో క్యాబినేట్ ఎలక్షన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇస్మాయిల్ మాట్లాడుతు ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను తెలుపుతు ప్రతి పిల్లవాడికి విద్యార్ధి దశ నుండే ఎలక్షన్ పట్ల అవగాహన కల్పిస్తు విద్యార్ధులలో నాయకత్వ లక్షణాలను పెంపొందింప చేస్తున్నామని అన్నారు. " నేటి బాలలే రేపటి పౌరులు " గనుక రాబోయే కాలంలో బాలలే దేశ ప్రగతికి పునాది వేస్తారని ఆశించి క్యాబినేట్ ఎలక్షన్ ను నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈక్యాబినేట్ ఎలక్షన్‌కు అభ్యర్ధులుగా నిలిచినటువంటి హెడ్‌భాయి, హెడ్ గర్ల్, జూనియర్ హెడ్‌బాయ్, జూనియర్ హెడ్ గర్ల్, డిప్యూటి హెడ్‌బాయ్, డిప్యూటి హెడ్ గర్ల్ ,స్పోర్ట్స్ కెప్టెన్,ఎలైట్ కెప్టెన్, అగ్ని,త్రిశూల్, నాగ,పృద్వీ,హౌస్ కెప్టెన్స్ మరియు క్లాస్ లీడర్స్‌గా పోటీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్ధి ఈ క్యాబినేట్ ఎలక్షన్‌లో ఎంతో ఉత్సహంగా పాల్గోని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా హైస్కూల్ కో ఆర్డినేటర్ జి.రాఘవరెడ్డి, ఎ,ఒ కృష్ణమోహన్, వైస్ ప్రిన్సిఫల్ సుహాసిని ,కీర్తి, అకడమిక్ డీన్ బి.రాజశేఖర్,ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ జె.ప్రవీణ్, ఉపాద్యాయ బృందం పాల్గోని క్యాబినేట్ ఎలక్షన్ నిర్వహించండం జరిగిందని అన్నారు.

## సోమిరెడ్డిని కలిసిన మనం ఫౌండేషన్ అధినేత



**వింజమూరు,జులై15,ప్రభాతవార్త** :మనం ఫౌండేషన్ అధినేత, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి , అంకినపల్లి శివశంకర్‌రెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సోమిరెడ్డి మన్నేటి వెంకటరెడ్డి ఉదయగిరి నియోజకవర్గానికి అందించిన సేవలను కొనియాడారు. అన్న క్యాంటీన్ , పెళ్ళికానుకలు తదితర అంశాలను ప్రస్తావించి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు.

## నేడు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సమావేశం



**నెల్లూరు,జులై15 ప్రభాతవార్త-విద్య** నేడు జిల్లాలోని అన్నీ యాజమాన్యాల ఆధ్వర్యంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించనున్నామని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాటా ్లడారు. ఈ సమావేశాన్ని నేడు(16-07-2024) మంగళవారం ఉదయం 11 గంటలకు నగరంలోని స్థానిక డికే జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నామని తెలిపారు.2024-25 విద్యాసంవత్స రానికి సబంధించిన అడ్మిషన్లు,యూడైస్ ప్లస్,అఫిలియేషన్లు వంటి వివరాలతో ప్రిన్సిపాల్స్ ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి, యూడైస్స్ రిసోర్స్ పర్సన్ హాజరు కానున్నారని, అందరూ ప్రిన్సిపాల్స్ తాము అడిగిన సమాచారంతో తప్పక హాజరు కావాలన్నారు.

## బారా షాహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



నెల్లూరుటౌన్, జులై 15, ప్రభాతవార్త నెల్లూరు నగరం దర్గా మిట్ట బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. సోమవారం సాయంత్రం బారాషహీద్‌దర్గా ప్రాంగణంలో రొట్టెల పండుగ ఏర్పాట్లను కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పరిశీలించారు. దర్గా ప్రాంగణంలోని పోలీసు కంట్రోల్ రూమ్, స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు, అన్నదాన కేంద్రాలు, వైద్య శిబిరాలు, రిసెప్షన్, మానిటరింగ్ సెంటర్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే ప్రపంచ ప్రసిద్దిగాంచిన రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు పండుగ నిర్వాహణకు సంబంధించి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ సూచనల మేరకు ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రొట్టెల పండుగలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశామని, వీరంతా మంగళవారం నుంచి విధులకు హాజరవుతారని కలెక్టర్ చెప్పారు. రెండు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దర్గాకు వచ్చిన భక్తులందరూ సంతృప్తిగా దర్శనం చేసుకుని ప్రశాంతంగా తిరిగి వెళ్లడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ సుమారు 1800 మంది పోలీసు సిబ్బందిని దర్గాలో బందోబస్తు విధులకు నియమించామని తెలిపారు. భారికేడింగ్ ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాల్లో ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. స్వర్ణాల చెరువు ఘాట్ల వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను, బోట్లను గస్తీగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అగ్నిమాపక సిబ్బందిని నియమించామని ఎస్పీ చెప్పారు. భక్తులందరూ కూడా పోలీసు వారికి సహకరించి, ట్రాఫిక్ నిబంధనలు, క్యూ లైన్లు పాటిస్తూ ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, ఏఎస్పీల సౌజనన, శ్రీనివా సరెడ్డి, శ్రీనివాసులు, అడిషనల్ కమీషనర్ శర్మద, సిటీ ప్లానర్ దేవి కుమారి, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## నైపుణ్యాభివృద్ధి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు జూలై 15 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను పూర్తిస్థాయిలో వెలికి తీసేందుకు కళాశాలలో ఏర్పాటు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి సదస్సులను డిగ్రీ కళాశాల విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని వైకేఆర్అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్‌లో ఉన్న కళాశాల సమావేశ మందిరంలో సోమవారం అంతర్జాతీయ యువజన నైపుణ్యాభివృద్ధి సందర్భాన్ని పురస్కరించుకుని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ , వైకేఆర్అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధితో కూడిన విద్యను అందించడం ద్వారా మంచి ప్రావీణ్యం కలిగిన విద్యార్థులను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న ఏపీ స్కిల్ హబ్‌ను విద్యార్థులు ఎలాంటి ప్రత్యేక రుసుము చెల్లించకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత విద్యా సంవత్సరంలో 120 మంది విద్యార్థులకు డేటా ఎంట్రీ ఆపరేటర్, టాలీ, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విజయ్ వినీల్‌కుమార్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ శ్రీధర్‌రావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎం. మధుసూదన్‌రావు, జంతు శాస్త్ర విభాగాధిపతి కె. లావణ్య, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## ఆటో డ్రైవర్‌కు డాక్టరేట్ అవార్డు ప్రదానం



కావలి రూరల్, జూలై 15 ప్రభాతవార్త కావలి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రకు మనం ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా డాక్టరేట్ ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణా సారస్వత పరిషత్తు నందు మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, ప్రముఖ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా సురేంద్ర డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడారు. పది సంవత్సరాలు పడిన కష్టానికి దక్కిన గౌరవం ఈ డాక్టరేట్ అని తెలిపారు. ఈ డాక్టరేట్ రావడానికి కారణమైన సంయుక్త సేవా సంస్థ సభ్యులకు, దాతలకు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ డాక్టరేట్‌ను రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావుకు, దాతలకు, సంస్థ సభ్యులకు, నేను చేస్తున్న అన్ని కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసి నాకు మరింత గుర్తింపు తెచ్చిన మీడియా వారికి, ఫేస్‌బుక్ మిత్రులందరికి, సహకరించిన ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు.

## తొలి ఏకాదశి సందర్భంగా పుష్పయాగం



**కోవూరు జూలై 15 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంట ర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పుర స్క రించుకుని స్వామివారికి పుష్పయాగ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేలా చర్యలు తీసు కుంటు న్నట్లు ఆలయ పున:నిర్మాణ దాత , కాటంరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ పుష్పయాగ కార్యక్రమం సందర్భంగా బుధవారం ఉదయం 8 గంటలకు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాహనం, పంచామృతాభిషేకం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల ఫణికుమార్‌రెడ్డి, జి. భరత్‌రెడ్డి, శార్వాణి దంపతులు, బుద్ధి భీమేశ్వరరావు, సుధా దంపతులు వ్యవహరిస్తున్నారని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఈ పుష్పయాగ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## సంగం లో డ్రంకన్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించిన ఎస్ఐ




సంగం **జులై 15 ప్రభాతవార్త** సంగం చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ నాగార్జునరెడ్డి డ్రంకన్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.ముగ్గురిపైన కేసు నమోదు చేశారు. మద్యం త్రాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలని ఆయన సూచించారు. యువకులు మోటార్‌బైకులుస్పీడ్ డ్రైవింగ్ చేస్తు ఇష్టానుసారంగా వ్యవహారిస్తు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.వాహనదారులు అవగాహనతో భద్రంగా వాహనాలు నడిపి గమ్యాలకు చేరాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గోన్నారు.

## అల్లూరులో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



అల్లూరు, జులై 15 ప్రభాతవార్త కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) అల్లూరు ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కోనే రు పుష్కరిణి వద్ద అభయాంజనే య స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తొలిసారి విచ్చేసిన ఎమ్మెల్యేకు మంగళవాయిద్యాలు, బాణా సంచా శబ్దాల మధ్య ఘనస్వాగతం పలికారు. స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లూరు అల్లుడుగా గత ఎన్నికలలో ఆదరించినందుకు అల్లూరు ప్రజలకు రుణపడి వుంటానని తెలిపారు. అల్లూరు నగర పంచాయతీని పంచాయతీగా మార్చేందుకు పాటుపడతానని తెలిపారు. రాజుపాలెం నుండి ఇస్కపల్లి వరకు ఆర్ఐ రోడ్డులో ప్రయాణిస్తున్న ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని త్వరతగతిన రోడ్డును నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. అల్లూరు మండలంలో తాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం అల్లూరు మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు తడి చెత్త, పొడి చెత్త బుట్టలను అందజేశారు. తర్వాత ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంపిడివో జ్యోతి, తహశీల్దార్ దుర్గేశ్వరరావు, కమిషనర్ ఫణికుమార్, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్రబాబు, ఎంపిపి దర్సిగుంట శశిరేఖ,టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు బీద గిరిధర్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, ఆట తిరుమల, ఆట శీనయ్య, తోట శ్రీహరి, రుద్రయ్య, అలగర రమణయ్య, బండి అమర్‌రెడ్డి, బండి శ్రీనివాసులరెడ్డి, బిట్రగుంట వెంకట చైతన్యరెడ్డి, వేగూరు శ్రీనివాసులు, కావలి జగన్మోహన్‌రావు, చెంతాటి రాజశేఖర్‌బాబు, కావలి వెంకయ్య, దర్సిగుంట కోటయ్య, పలగాటి శ్రీనివాసులరెడ్డి, అల్లూరు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవాలు



**కోవూరు జూలై 15 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో సోమవారం 22వ గురుపూర్ణిమ సప్తా హ మహోత్స వాలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ ఉత్స వాలను పురస్కరించుకుని ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సాయి సహస్ర నామ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్ను లపండువగా నిర్వహించారు. సోమవారం ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బి. శ్రీనివాసులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చి పాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, భక్తులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాయినామ సంకీర్తన, సత్సంగ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలకు దాతల పేర్లు తొలగింపు

### మంత్రి ఆనంకు గ్రామస్తులు కృతజ్ఞతలు

**చేజర్ల జులై 15 ప్రభాతవార్త** చేజర్ల మండలం యనమదల గ్రామంలో ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిధులతో ప్రభుత్వ భవనాలపై ఆగ్రామానికిచెందిన వైకాపా నేతలు నోటి సుందరయ్య, వారి బంధువు నోటి నారాయణరెడ్డిపేర్లు యాదాది క్రితం దాతలుగా ప్రభుత్వం భవనాలపై తమ పేర్లు వ్రాయించి కున్నారు. దీంతో ఆపేర్లు తొలగించేందుకు గ్రామస్తులు ఏడాదిగాచేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపద్యంలో ఆగ్రామస్తులు ఈవిషయాన్ని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈమేరకు మంత్రి తగు చర్యలు తీసుకోవడంతో ఎట్టికేలకు సోమవారం భవనాలపై పేర్లను అధికారులు తొలగించారు. దీంతో ఆగ్రామస్తులు మంత్రి ఆనంకు కృతజ్ఞతలు తెలిపారు.







కాగా ప్రభుత్వ భవనాలపై ఎలాంటి హక్కులేని వ్యక్తులు తమ పేర్లు వ్రాయించుకోవడంపై జిల్లా జడ్‌పిసిఇఒ కన్నయ్యానాయుడు స్పందిస్తు మూడు రోజులలో పేర్లు తొలగించాలని,అక్రమ చర్యలకు పాలుపడిన వారిపైక్రిమినల్ కేసులు నమోదు చేయాలని మండల అధికారులను ఆదేశించడం జరిగింది. అయితే మండల అధికారులు పేర్లు మాత్రం తొలగించి సరిపెట్టారు. ఎలాంటి ఆధారాలు లేకుండా భవనాలపై దాతల పేర్లు వ్రాసి నిబంధనలు ఉల్లఘించిన వారిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.